క్లుప్తంగా

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: వివిధ ప్రాంతాలకు చెందిన ఓలేటి సుగుణావతి, సన్నిధి మంగమ్మ, సన్నే బేబి రుక్మిణి, గుండా వెంకటప్పయ్య, దుస్సా నాగమల్లేశ్వరి, మల్లా జగదీశ్వర్, గుడపురి శ్రీదేవి, గుండమళ్ల వీరనాగమ్మ మృతి చెందగా వారి నేత్రాలను శనివారం కుటుంబ సభ్యులు దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ అపోలో, అగర్వాల్, వాసన్ ఐబ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్.అనంత పద్మనాభం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మందుల పంపిణీ

ఖమ్మం వైద్యవిభాగం: తలసేమియా బాధిత చిన్నారులకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన శనివారం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జితేందర్, నారాయణమూర్తి మాట్లాడగా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్, ఉదయ్‌భాస్కర్, అనిత, డి.రాములు పాల్గొన్నారు.

కోలుకున్న బాలుడు



కోలుకున్న దివిజిత్‌తో వైద్యులు

ఖమ్మం వైద్యవిభాగం: కొణిజర్ల వద్ద ఈనెల 1న తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వైరా మండలం విప్పలమడకు చెందిన దంపతులు, వారి చిన్న కుమారుడు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన పెద్దకుమారుడి పరిస్థితి మెరుగైంది. ఘటనలో తీవ్రంగా గాయపడిన 11ఏళ్ల దివిజిత్‌ను ఖమ్మం కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా, పల్మనాలజిస్ట్ కాట్రగడ్డ యమున, ఆర్థోపెడిక్ డాక్టర్ మేదరమెట్ల అనిల్‌కుమార్ పరీక్షించి ఊపిరితిత్తులు, భుజం ఎముకలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. దీంతో ఆయనకు శస్త్రచికిత్స చేయగా, పూర్తిగా కోలుకోవడంతో శనివారం డిశ్చార్జి చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆస్పత్రి యజమాన్యానికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

శ్రమదోపిడీ, వివక్షతకు గురవుతున్న మహిళలు

ఖమ్మంమయూరిసెంటర్: దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలు శ్రమదోపిడీ, వివక్షతకు గురవుతున్నారని ఐద్వా నాయకురాలు బుగ్గవీటి సరళ అన్నారు. ఖమ్మంలో జరుగుతున్న ఐద్వా రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా శనివారం ఆమె మాట్లాడారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఆర్థిక సంస్కరణలు శరవేగంగా అమలుచేస్తూ మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను కాలరాశారని ఆరోపించారు. పని గంటల అమలు పాటించకపోగా నిత్యావసర ధరలు పెరిగాయని, మహిళలకు రక్షణ కరువైందని తెలిపారు. ఈ సమావేశంలో పాలడుగు ప్రభావతి, అనురాధ, రత్నమాల, ప్రమీల, జయశ్రీ, బండి పద్మ, మెరుగు రమణ, ప్రభావతి, నాగసులోచన పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లకారం ట్యాంక్‌బండ్‌పై నిర్వహించనున్న సాహిత్య వేడుకల్లో బుక్ ఫెయిర్‌ను ప్రారంభించనున్నట్లు కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం కేఎంసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మేయర్ పునుకొల్లు నీరజ, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభిలు పుస్తక మహోత్సవం పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుక్ ఫెయిర్ ఈ నెల 11 నుండి 18 వరకు ట్యాంక్‌బండ్‌పై పుస్తక ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు షేక్ మక్బూల్, దండా జ్యోతిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్‌ఓ జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

వినోద	టక్కర్
సాయిరాం	ట్రాన్స్‌ఫార్మర్స్
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	అన్‌స్టాపబుల్
సుందర్	విమానం

- ఖమ్మం గాంధీచౌక్

సుపరిపాలనకు ఖమ్మం నిదర్శనం

- కేఎంసీలో రోడ్లు, డ్రెయినేజీలు, పారిశుధ్యం మెరుగుపడ్డాయి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్



షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు మహమూద్ అలీ, పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ఏర్పడ్డాక ప్రజలకు సుపరిపాలన అందుతోందని ఖమ్మంలో జరిగిన అభివృద్ధే అందుకు నిదర్శమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. ప్రజలకు పాలనను దగ్గర చేయడంతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కేఎంసీ అధికారులు, పాలకవర్గం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేఎంసీలో నిర్వహించిన సుపరిపాలన వేడుకల్లో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని ఏడేళ్లలో ఎంతో అభివృద్ధి చేయగా.. మార్పులు కనిపిస్తున్నాయన్నారు. రహదారులు, డ్రెయిన్లు నిర్మించడమే కాక పారిశుద్ధ్య సమస్యను మెరుగుపర్చామని, ఇందుకు కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి కృషి చేశారని అభినందించారు. అలాగే, టీఎస్ బీపాస్, ప్రతీరోజు తాగునీటి సరఫరా జరుగుతోందన్నారు. మేయర్ పునుకొల్లు సారధ్యాన అవినీతిరహిత పాలన అందుతోందని తెలిపారు. అలాగే, ఖమ్మం కమిషనర్ ఆదర్శ్ సురభిలో సృజనాత్మకత ఉందని కొనియాడారు. కేఎంసీ కార్యాలయ భవనాన్ని త్వరగా పూర్తిచేయడంతో పాటు గోళ్లపాడు చానల్‌ను అందంగా తీర్చిదిద్దారని తెలిపారు. కేఎంసీ నూతన కార్యాలయంలో సేవలు ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహర, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు షేక్ మక్బూల్, జ్యోతిరెడ్డి, అమృతమ్మ, ఉద్యోగులుపాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలం చెర్వు కొమ్ము తండా, పువ్వాడనగర్ నూతన పంచాయతీల్లో రూ.20 లక్షల చొప్పున నిధులతో నిర్మించన్ను జీపీ భవనాలకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. అదనపు కలెక్టర్ స్నేహలత, జెడ్పీ సీఈఓ అప్పారావు, ఈఈలు శ్రీనివాస్, వాణిశ్రీ, పుష్పలత, డీసీఓ విజయకుమారి, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సర్పంచ్ లు బానోత్ మంగమ్మ, దేవేందర్, కాంపాటి లలిత, రవి, ధారా శ్యాం, జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక, ఎంపీపీ గౌరితో పాటు గుత్తా రవి, ఉప్పెర్ల వనజారాణి, రాణి, కుర్రా భాస్కర్ రావు, ఉప్పెర్ల కొండలరావు, రవి పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణానికి...

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్/ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం సీక్వెల్ రోడ్డులో రూ.4 కోట్లతో నిర్మించనున్న షాదీఖానా నిర్మాణానికి రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. కాగా, జిల్లాకు వచ్చిన హోం మంత్రి మహమూద్ అలీకి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్నెస్పీ గెస్ట్ హౌస్ వద్ద స్వాగతం పలికారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ నీరజ, కలెక్టర్ వీ.పీ.గౌతమ్, డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహారా, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, షేక్ మక్బూల్, నాయకులు గుండాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, హోం మంత్రిని నూర్‌భాషా సంఘం బాధ్యులు షేక్ సిద్దా సాహెబ్, యాకూబ్‌బాబా, నాయకులు షేక్ షకీనా, పగడాల నాగరాజు, ఖమర్ సన్మానించారు.



హోం మంత్రిని సన్మానిస్తున్న నాయకులు

సమస్యలు గుర్తించి పరిష్కరించండి



నేలకొండపల్లి: సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను గుర్తించాలని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం సుపరిపాలన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు, కుల, ఆదాయ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికి మేలు చేసే విధంగా ఇబ్బందులు రాకుండా చేసేందుకు అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లాలని సూచించారు. అనంతరం దివ్యాంగులకు పెన్షన్‌కు రూ.1,000 పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆధ్యర్వంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, రైతు సమన్వ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, తహసీల్దార్ దారా ప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఖమ్మంరూరల్: దివ్యాంగుల పింఛన్ రూ.4,116లకు పెంచినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్, ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ వరప్రసాద్, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, ముత్యం కృష్ణారావు, శేఖర్, వెంకన్న, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దళారుల ప్రమేయం లేకుండా చేపపిల్లల పంపిణీ



రవీందర్‌ను సత్కరిస్తున్న మహాసభ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: ముదిరాజ్‌లను అన్ని విధాలా ఆదుకునేందుకు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా చేపపిల్లల పంపిణీని నిర్వహిస్తున్నామని తెలంగాణ మత్స్య పారిశ్రామిక ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి ఐక్యంగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు విద్యా, వైద్య రంగాలతో పాటు రాజకీయంగా బలోపేతమై ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ ప్రజామన్ననలు పొందాలనితెలిపారు. ఈ మేరకు మహాసభ ఆధ్వర్యంలో అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు పిట్టల వెంకటనర్సయ్య, ప్రతానపు వెంకటేశ్వర్లు, డాక్టర్ శీలం పాపారావు, నర్ల శ్రీనివాసరావు, నర్ల శేషయ్య, కొప్పెర్ల జానకి రాములు, లింగనబోయిన సతీష్, నర్ల మల్సూరు, బలరాం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు



కామేపల్లి(కారేపల్లి): ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ



తిరుమలాయపాలెంలో..

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి మండలం పండితాపురం, కొమ్మినేపల్లి గ్రామాల్లో బొడ్రాయి, రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనను శనివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. ఆ తర్వాత మహా అన్నదానం ఏర్పాటుచేయగా వేలాదిగా హాజరైన భక్తులతో గ్రామం పండుగ వాతావరణం సంతరించుకుంది. కాగా, వేలాది భక్తులు తరలిరావడంతో దుండగులు ముగ్గురు మహిళల మెడలో బంగారు గొలుసులు చోరీ చేశారు. అలాగే, ఇద్దరు భక్తుల జేబుల నుంచి రూ.40వేల వరకు నగదు చోరీ చేసినట్లు తెలిసింది.

మడేలేశ్వరస్వామి ప్రతిష్ఠ ఉత్సవాలు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో రజకులు నూతనంగా నిర్మించిన శ్రీ మడేలేశ్వరస్వామి సమేత సీతలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భారీ అన్నదానం నిర్వహించారు.

కంఠమేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ కంఠమేశ్వరస్వామి, సురమాంబదేవి దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో టీపీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని పూజలను నిర్వహించారు.

పత్తి వ్యాపారిని ఆదుకోవాలి

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో అగ్ని ప్రమాదంతో పెద్ద ఎత్తున పత్తి నష్టపోయిన వ్యాపారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని సీపీఎం నాయకులు సందర్శించారు. నాయకులు ఎర్రా శ్రీకాంత్, శ్రీనివాసరావు, మాదినేని రమేష్, లింగయ్య, బండారు యాకయ్య, సోమారపు సుధీర్‌కుమార్, బజ్జూరి రమణా రెడ్డి, పగడాల మోహన్‌రావు ఉన్నారు.

మార్కెట్ కమిటీ బాధ్యత వహించాలి..

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన అగ్ని ప్రమాదానికి మార్కెట్ కమిటీ బాధ్యత వహించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, అనుబంధ రైతు సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని నాయకులు సందర్శించి, ప్రమాదానికి కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోకినపల్లి వెంకటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అశోక్‌కుమార్, బందెల వెంకయ్య, నరసయ్య తదితరులు ఉన్నారు.

టీఆర్‌టీ నోటిఫికేషన్ ఇవ్వాలి

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేసేందుకు టీఆర్‌టీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఈ క్రమంలో విద్యార్థులు నష్టపోకుండా విద్యా వలంటీర్లను నియమించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యూటీఎఫ్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏ లను విడుదల చేయాలని, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షమి, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, కార్యదర్శులు రంజాన్, నర్సయ్య, సుధాకర్, రాందాస్, శ్రీకాంత్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాలో శనివారం శ్రీ రామాలయం వార్షికోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామానికి చెందిన ఏఎస్పీ తేజావత్ రామదాసు పాల్గొని శ్రీ కృష్ణ రాయబారం నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సుధాకర్, శ్రీరామాలయ కమిటీ అధ్యక్షుడు తేజావత్ రాంచంద్ నాయక్, కార్యదర్శి తేజావత్ ధర్మ, కోశాధికారి భూక్యా చీనా, ఎంపీటీసీ తేజావత్ అరుణ, ప్రధాన అర్చకులు మల్లిఖార్జున శర్మ పాల్గొన్నారు.

గేదెను ఢీకొన్న బైక్, యువకుడు మృతి

కూసుమంచి: మండలంలోని జుజుల్‌రావుపేట సమీపాన ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున రోడ్డుపై వెళ్తున్న గేదెను స్కూటీ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఖమ్మంకు చెందిన అభిరామ్, ఖాజాపాషా(25), సాయి హైదరాబాద్ నుండి ఖమ్మంకు బైక్‌పై వస్తున్నారు. జుజుల్‌రావుపేట వద్ద వీరి బైక్ గేదెను బలంగా ఢీకొట్టగా ఖాజాపాషా తీవ్రంగా గాయపడగా మిగిలిన ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఖాజా మృతి చెందాడు. ఆయన ఎంబీఏ చదివి ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

మానసిక వ్యాధిగ్రస్తుడికి సపర్యలు



బాధితుడికి నీళ్లు తాగిస్తున్న రాంబాబు

ఖమ్మంఅర్బన్: మండే ఎండలో తారు రోడ్డుపై బట్టలు లేకుండా కొట్టుమిట్టాడుతున్న మానసిక వ్యాధిగ్రస్తుడికి గుర్తించి సపర్యలు చేసి ఆశ్రమానికి తరలించి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బి.రాంబాబు మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం వైరా పర్యటనకు వెళ్లి వస్తున్న రాంబాబుకు ఖమ్మం వెలుగుమట్ల పార్కు వద్ద ఒంటిపై బట్టలు లేకుండా ఎండలో కేకలు వేస్తున్న వ్యక్తి కనిపించడంతో చేరదీసి నీళ్లు తాగించారు. టిఫిన్ తినిపించడంతో పాటు డయల్ 100కు సమాచారం ఇవ్వగా బ్లూకోల్ట్ కానిస్టేబుల్ ఓంకార్ వచ్చి వ్యక్తి వివరాలు ఆరా తీయగా స్వస్థలం వైరా మండలం ముసలమడుగు అని, పేరు రాచబండి ముత్తయ్య అని చెప్పగా అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు పిలిపించి అప్పగించారు.

సీపీఆర్‌పై అవగాహన

ఖమ్మంమయూరిసెంటర్: గుండె పోటు మరణాలు పెరిగాయని, వాటిని నివారించేందుకు సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తునట్టు కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నారు. శనివారం 23వ డివిజన్ ముస్తఫానగర్ అంగన్‌వాడీ టీచర్లకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పుష్పలత పాల్గొన్నారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

50% Concession to SC, BC, Minority & Poor. 100% పాస్ గ్యారెంటీ, అక్టోబర్ ఎగ్జామ్స్ లాస్ట్ డేట్: 14/06/2023, డిస్కంటిన్యూడ్? పదే పదే ఫెయిల్ అవుతున్నారా??** Direct SSC, Inter One Sitting, Any Degree, PG, D.Pharma, పాలిటెక్నిక్, All మెడికల్ కోర్సులు, Hyd. Cell: 8309624934. [HA-14669]

Real Estate

HOUSE FOR SALE

ఖమ్మం, శ్రీనివాసనగర్, అయ్యప్పస్వామి గుడి దగ్గరలో 144 Sq.yds లో ఇల్లు కలిగిన మొత్తం 417 చ॥గ॥ల ఓపెన్ ప్లాట్ ఇంటితో సహా అమ్మబడును. సంప్ర. 91107 02635. [M-1221153]

COMMERCIAL

Commercial Building Near Belief Hospital, Wyra Road for Sale. Contact Ph: 8885886340. [HA-2558]

Services

గెల్లా హోమియో కేర్

అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో ఔషధం, గెల్లా హోమియో కేర్, మసీదు వద్ద, కమాన్ బజార్, ఖమ్మం. సంప్ర. డా॥ గెల్లా రాజేశ్వరరావు, సెల్ : 98661 85050. [M-1221312]

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారుతున్నారా! గాయత్రి ప్యాకర్స్ & మూవర్స్, ఖమ్మం (All Over India) హౌజ్ కీపింగ్ సౌకర్యం కలదు, ఖమ్మం. సంప్ర॥ 9247881187 [M-1221166]

LOANS

సులభంగా లోన్ పొందండి. అతి తక్కువ వడ్డీతో, అన్ని రకాల లోన్స్, ఉద్యోగస్తులు, వ్యాపారులు, వైద్యులు (NRI) సంప్ర॥ JS ఎంటర్‌ప్రైజెస్, ఖమ్మం. భద్రాద్రి కొత్తగూడెం. 8520970781, 7842830781. [M-1221172]

HOTEL FOR SALE

Hotel For Sale in Goa at Calangute Beach, 29 Rooms,with Swimming Pool, Bar & Restarurant, Spa, Price 35Cre Call: 9881931111, Broker Excuse. [HA-29536]

BUSINESS OFFER

ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్.9310515624, 8800496710. [DA-37247]

Wanted

శ్రీ సిద్ధార్థ హాస్పిటల్ నందు పని చేయుటకు G.N.M., B.Sc. నర్సులు కావలెను. జమ్మిబండ రోడ్, Z.P. సెంటర్, ఖమ్మం. [M-1221316]

కొత్తగూడెం ప్రముఖ శ్రీ వేంకటరమణ ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు స్త్రీ & పు కావలెను. వయస్సు: 19 సం॥ ఆపైన, అర్హత: 10th & ఆపైన, సెల్: 9440873399, 7330993569. [M-1221254]

బేబీమూన్ స్కూల్ నందు పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీ / పు), స్వీపర్స్, నైట్ సూపర్ వైజర్స్ కావలెను. Baby Moon High School, Khammam. 8897666346, 9908699119. [M-1221012]

మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221315]

గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం. ఇంటివద్ద పనిచేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు. అర్హత 10th Above, 18+ అందరూ అర్హులే. ఫోన్ : 91334 81507 [V-794626]

చెన్నై అసురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]

పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788703]

షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యాభర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]

వేములవాడ (పాత కరీంనగర్ జిల్లా)లో 4 ఆవుల పోషణ, చిన్న మామిడి తోట, కూరగాయల తోట చూసుకొనుటకు వ్యక్తి కావలెను. భార్యకు అక్కడి స్కూల్‌లో పని మనిషి ఉద్యోగం, మరొక జంట స్కూలుకు కావలెను. పిల్లలకు ఉచిత స్కూలు విద్య, వసతి సెల్. 9248832088 [K-1219840]

కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మండలంలోని ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో మా సంస్థ అయిన సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, గుంటూరు తరుపున పనిచేయుటకు మంచి దేహదారుఢ్యము కలిగిన సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ అర్హతలు: వయస్సు : 30-45 సం॥, అర్హత, ఇంటర్/డిగ్రీ, ఎత్తు : 05.06పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. సెక్యూరిటీ గార్డ్ అర్హతలు: వయస్సు: 23-45సం॥ పదవ తరగతి, ఎతు: 05-06 ఆపైన సంప్ర॥ 84669 96958, 98665 45944 [G-105]

లేపాక్షి హెల్త్ కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18k. ఏజెంట్ కమీషన్ 6k. ఫోన్: 9640400073 [HA-284]

WANTED TEACHERS

Wanted Young Lady Teachers Pre-Nursery to 5th (Fluency English Must) Lady Computer Operator & ఆయాలు కావలెను. Dummiz Play School, ఖమ్మం. 9392778297 [M-1221310]

Wanted Lady Teachers for all Subjects upto 7th class. Knowledge of Spoken Englis is preferable. Contact : Principal, Lumbini Vidya Nilayam, Mustafa Nagar, KMM. 8309816861. [M-1221304]

FACULTY TEACHERS

English Teachers' Training to Get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu. Inst. Contact : 9248481331 [HA-14667]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
సాక్షి క్లాసిఫైడ్స్
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు మా ప్రతినిధులను సంప్రదించండి
వివరాలకు :
ఖమ్మం : 9010299957, 9705444182
కొత్తగూడెం : 9010223783
పాల్వంచ : 9705444183
భద్రాచలం : 9951602914
మణుగూరు : 9705944416

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ధరణి తొలి రిజిస్ట్రేషన్ ఐదు నిమిషాల్లో పూర్తి



ఎస్సై రవికి శుభాకాంక్షలు చెబుతున్న మంత్రులు



తహసీల్దార్ నర్సింహారావుతో ధరణి రిజిస్ట్రేషన్ చేయిస్తున్న మంత్రులు

రఘునాథపాలెం: రఘునాథపాలెంలో నిర్మించిన తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ భవనాలను శనివారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రుల సమక్షాన తహసీల్దార్ నర్సింహారావు, ఎస్సై ఎం.రవిని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, కలెక్టర్ గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్‌లు వారి సీట్లలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు తహసీల్దార్ నర్సింహారావుతో ధరణి సైట్‌లో వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్‌ను ఐదు నిమిషాల్లో పూర్తిచేయించారు. అనంతరం రైతుకు పాసుపుస్తకం అందించి వారు మాట్లాతుడూ ధరణితో సులువుగా పనులు పూర్తవుతాయని మంత్రులు వివరించారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎన్. శేషయ్య - 99121 99148
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957